...ంది. ఏమీ ఓటుంటే చెప్తాను."

"చెప్పండి, మనం నర్సింగ్‌హోమ్‌కి చేరుకోడానికి ఇరవై నిమిషాలు పడుతుంది" అంటూ కారు నెమ్మదిగా పోనివ్వసాగాడు శశిధర్.

అలా కాకుండా, కారు స్పీడు పెంచినట్లయితే హైమ గదిలో జరుగబోతున్న ఓ అఘాయిత్యాన్ని ఆపే అవకాశం ఉందని అతనికి తెలియదు.

తనయజమాని ఇచ్చిన మొదటి ఆదేశాన్ని 'ఎఫిషియెంట్'గా నిర్వర్తించబోతోంది నిరూప.

[ఇంకావుంది]


## జ్యోతి విశ్లేషణ

'జ్యోతి'లో ప్రతిమాసం వెలువడే విభిన్న కథలలో పాఠకులకు నచ్చినవి, నచ్చనివి ఏవున్నా తెలుసు కోవాలనే ఆకాంక్షతో పాటు, పాఠకుల విమర్శనా స్థాయి పదును పెట్టే 'విశ్లేషణ' శీర్షికను డిసెంబరు నుంచి ప్రవేశపెట్టిన విషయం పాఠకులకు తెలిసేవుంటుంది. జనవరి సంచికలో ప్రచురితమైన కథల/శీర్షికల మంచి చెడులను ఆహ్వానిస్తున్నాం.

ఉత్తమమయిన మూడు లేఖలకు రూ 50/-, 30/-, 20/-ల చొప్పున నగదు బహుమతులు అందచేస్తాం.

మీ అభిప్రాయాలు అరఠావుకు మించకుండా స్పష్టంగా రాసి, ఈ దిగువ కూపను జతచేసి, జనవరి 20వ తేదీలోగా మాకు అందే విధంగా "విశ్లేషణ", C/O ఎడిటర్, జ్యోతి మంత్లీ, పి.బి.నం. 1824, చిక్కడపల్లి, హైదరాబాద్ అనే చిరునామాకు పంపించాలి.

'జ్యోతి'లో మరిన్ని మంచి కథలు ప్రచురించడానికి అవకాశం కల్పించే ఈ శీర్షికను విజయవంతం చేయండి.

జనవరి 'జ్యోతి'లో నాకు నచ్చిన/నచ్చని కథ/శీర్షిక ______

చిరునామా ______




# ప్రధానితో మాట్లాడాలి!

"గాంధీ గారిని నువ్వెప్పుడైనా చూశావా మమ్మీ?"

అనీల్ ప్రశ్నకు పుస్తకపఠనంలో లీనమైన సంధ్యజవాబు చెప్పలేదు-

"నిన్నే మమ్మీ-గాంధీగారిని నువ్వు చూశావా?" రెట్టించాడు అనీల్

"ఆహా!"

"ఫొటోల్లోనూ, సినీమాల్లోనూ కాదు-నిజంగా చూశావా?"

"నిజంగానా? అయితే చూళ్ళేదు-మీతాతగారు చూశారట!"

అంతే! అనీల్ తాతగారి దగ్గరకు పరుగెత్తేడు-

"తాతయ్యా తాతయ్యా-నువ్వు గాంధీ గార్ని చూశావుటగదా?"

"ఏ గాంధీ రా?"

"అదే తాతయ్యా మన బాపూజీని"

"చూశాన్రా తాతా."

"ఎక్కడ తాతయ్యా"

"మొదటిసారేమో ఉప్పుసత్యాగ్రహం సమయంలో మావూరొస్తే చూశాను- రెండోమారు-మనదేశానికి స్వాతంత్రమొచ్చాక ఒకరైలు ప్రయాణంలో చూసేను-"

"రైల్లోనా? ఎలా"

"ఆయనా నేనూ ఒకే రైల్లో ప్రయాణం చేస్తున్నాం. ఆసంగతి నాకు తెలీదు-నేను పొందూరు స్టేషన్లో ఎందుకో దిగేను-జనం పూలదండలతో పరుగెత్తుకొస్తూంటే ఆశ్చర్యంగా అడిగాను-అప్పుడు తెల్సింది అసలు విషయం - గాంధీ గారు కూడా మారైల్లో నే ప్రయాణం చేస్తున్నారని. తీరా చూస్తే నా ప్రక్క పెట్టెలోనే ఉన్నారాయన-జనాన్ని చూసి ప్లాట్‌పారం మీదికి దిగేరాయన-అప్పుడు చూసేను-"

ఆసమాధానంలో అనీల్ సంతృప్తి పడలేదు-మరో ప్రశ్న వేసేడు...

"మరీ...నువ్వాయనతో మాట్లాడేవా తాతయ్యా?"

"లేదురా తాతా-ఆయనే మాట్లాడేరు నాలుగు మాటలు.. హిందిలో-మేమంతా విన్నాం-"

"ఏంటీ తతయ్యా అలాచేశావ్-అంత దగ్గరగా చూసినపుడు ఎంచక్కా మాట్లాడొచ్చుగా! నువ్వు ఆయనతో మాట్లాడితే నాకెంతబాగుండేది!"

"ఏంచేయమనా, నాకప్పుడు అంత






బాగా హిందీరాదుమరి!"

మరేమీ ప్రశ్నించలేదు అనిల్-చిన్న బుచ్చుకున్నట్లు మొహం పెట్టుకుని వచ్చేశాడు- కొడుకు ముఖంచూస్తే నవ్వొచ్చింది భవానీ ప్రసాద్‌కి. ఏడేళ్ళ వయసులోని వాడి ఆసక్తిని అతనికెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది-

నాలుగు రోజుల క్రితం ఆదివారం నాడు ఇల్లు సర్దుతూంటే పాతపుస్తకాల పెట్టెలో వాడికి దొరికిందో పుస్తకం! దేశస్వాతంత్ర్య సముపార్జనలో కృషిచేసిన నాయకుల ఫొటోలూ, వివరాలూ వున్నాయా చిన్నపుస్తకంలో - అది ఎలా పడిందో.. అనీల్ కంటబడింది-దానికితోడు ఎదురింటి ప్రకాశ్ తనతాతగారి గురించి చెప్పిన మాటలు! ప్రకాశ్ తాతగారొక స్వాతంత్ర్య సమరయోధుడట-ప్రభుత్వంవారు కల్పించిన రైల్వే ఫ్రీపాస్ సదుపాయంతో ఆయన రెండురోజులు క్రితం వచ్చారట- ఆయన గాంధీగారికి మిత్రులట. ఆయనతో కలిసిపనిచేశారట- ఈ పుస్తకంచదివి, ఆవిషయాలు తెల్సుకున్న దగ్గర్నించి అనీల్ ఆలోచనల్లో మార్పురావడం గమనించేడు భవానీ ప్రసాద్.

* * * *

మర్నాడు ఉదయం భవానీ ప్రసాద్ పేపరు చూస్తూంటే ఎదురుగా వచ్చి నిల్చున్నాడు అనిల్. వాడి ముఖంలో వున్న సందేహాన్ని పసిగట్టి,

"ఏరా అనీల్. ఏంకావాలి" అడిగేరాయన


"ప్రధాన మంత్రి అవ్వాలంటే ఏంచదువుకోవాలి డాడీ"

"అంటే..?" ఆశ్చర్యంగా అడిగేడు భవానీప్రసాద్.

"అదేడాడీ-కలెక్టర్ అవాలంటే ఇ.ఏ.ఎ.స్సూ; డాక్టరవ్వాలంటే ఎం.బి.బీయస్సీ చదవాలని తాతయ్యచెప్పేరు.- మరి ప్రధానమంత్రి అవాలంటే ఏంచదవాలిటా?"

రాజకీయ పదవులకు చదువులంత ప్రధానంకాదని చెప్పాలను కున్నాడు భవానీప్రసాద్- కానీ చెప్పలేదు-

"ప్రధాని అవాలంటే బాగాచదువుకో





వాలి. అయితే చదువొక్కటే సరిపోదు-ఆ పదవిని నిర్వహించగల నేర్పు, ఓర్పు, శివి తెలివి- అన్నీ వుండాలి- పార్లమెంటులో మెజారిటీ పార్టీకి నాయకుడై కూడా వుండాలి"అన్నాడు.

"పార్లమెంటంటే.."ఎదురు ప్రశ్నవేశాడు అనీల్.

"నీకిప్పుడే చెబితే తెలీదుగాని...నన్ను పేపరుచదుకోనియ్" అంటూ పేపర్లోకి తలదూర్చేడు భవానీ ప్రసాద్.

సుమారొక గంటపోయాక తల్లి దగ్గరకు వెళ్ళాడు అనీల్.

"నువ్వింకా ఇలాగే వున్నావూ? స్నానంచేసిరా. టిఫిన్ పెడతాను."అందావిడ అనీల్‌ను చూడగానే-

"అలాగే మమ్మీ"అన్నాడేగాని అక్కడ్నించి కదల్లేదు అనీల్.

"ఏమిటి?" అందావిడ విసుగ్గా-

"అదికాదు మమ్మీ గాంధీగారు బాగా చదువున్నవారూ, మనదేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎక్కువ కష్టపడ్డారుకదా- మరి...ఆయనెందుకు ప్రధాన మంత్రి అవలేదూ?"

"ఏమో నాకూ తెలీదు-ముందు నువ్వెళ్ళి స్నానంచేసిరా."

"చెప్పమమ్మీ ప్లీజ్"

బతిమాలే ధోరణిలో ముఖంపెట్టేడు అనీల్.

"కొందరు ఏచిన్నపని చేసినా స్వార్ధంతో చేస్తారు. నీలాగా నాలాగానూ- కానీ గాంధీగారలాకాదు-నిస్వార్ధంగా ఆయన దేశంకోసం పాటుబడ్డారు- ఒక జాతి ప్రజల స్వేచ్ఛకోసం కొన్ని సిద్ధాంతాలను నమ్ముకుని కృషి చేశారు. విజయం సాధించారు- అందుకే ఆయనను జాతి పిత అన్నారు."

"అయితే..మరీ..."ఇంకా ఏదో అడగబోతున్న అనీల్‌కి మధ్యలోనే అడ్డుపడిందావిడ.

"నీయక్షప్రశ్నలకు నేనిప్పుడు జవాబులు చెప్పలేనుగానీ నువ్వెళ్ళిస్నానం చేసిరా" అంది.

అసంతృప్తిగానే అక్కడినించి కదిలేడు అనీల్.

ఆ సాయంత్రం భవానీప్రసాద్ ఆఫీసు నుండి వచ్చేవేళకి వీధిగుమ్మంలో కూర్చునివున్నాడు అనీల్.

"ఏరా అనీల్ ఈరోజు ఆటకి వెళ్ళలేదేం?" అడిగేడాయన వస్తూనే.

"మరీ..ఆటలెక్కువైపోతున్నాయని అంటోంది అమ్మ. అందుకే వెళ్ళలేదు."

"పిల్లలు సాయంకాలాలు ఆడుకోవాలి. ఆతర్వాత చదువు."

"నేను హిందీ నేర్చుకుంటాను డాడీ- హిందీ మాష్టారిల్లు యిక్కడికి దగ్గరేనట- సాయంకాలాలు చెప్తారట."

"నేర్చుకుందూగాన్లే-ఇప్పట్నించి ఎందుకూ?"

"చిన్నప్పట్నించి నేర్చుకుంటేనే వస్తుందటగా ఏదయినా"

"అవున్లే. కానీ హిందీయే నేర్చుకోవాలని ఏముంది? సంస్కృతం నేర్చుకోవచ్చుగా అన్నీ భాషలకూ తల్లిలాంటిది సంస్కృతభాష సంస్కృతం మాష్టారిల్లు కూడా మన వీధిలోనే వుంది."

అనీల్ వెంటనే ఏమీ మాట్లాడలేదు. క్షణం ఆగి అన్నాడు-

"హిందీ నేర్చుకోకే తాతయ్య గాంధీగారితో మాట్లాడలేక పోయాడు. తాతయ్యకు హిందీ వచ్చి వుంటే బాగుండేది గదా"

"ఓ అదా సంగతి "నవ్వేశాడు భవానీ ప్రసాద్.

"తాతయ్యకు హిందీ రాదేమోగానీ ఇంగ్లీషు వచ్చుగదా? - మరి. .తాతయ్య మాట్లాడాలనుకుంటే గాంధీగారితో ఇంగ్లీషులోనే మాట్లాడేవాడుగదా"

"నిజమేడాడీ-మరి తాతయ్య నాతో ఎందుకలా చెప్పాడు?"

"నువ్వేమంటావో నని..."

అనీల్ కాస్సేపాలోచించి మరో ప్రశ్న వేశాడు.

"అవునుగానీ డాడీ. నువ్వు నెహ్రూగారితో మాట్లాడేవా ఎప్పుడైనా?"

"ఎందుకు మాట్లాడ్డం"

"ఎందుకేమిటి? ఆయనమన మొదటి ప్రధానమంత్రి కదా"

"అయితే ఏమిటి?"

అనీల్ జవాబు చెప్పలేదు- వాడిబుర్రలో ఏవేవో ఆలోచనలున్నాయని గ్రహించేడు భవానీప్రసాద్. కాస్సేపు ఆగి అన్నాడు అనీల్-

"డాడీడాడీ-నాకు మన ప్రధానమంత్రితో మాట్లాడాలని వుంది- "అన్నాడు గోముగా ఈమారు నిజంగానే ఆశ్చర్యపోయాడు భవానీప్రసాద్. ఇంత చిన్నవయసులో అదేంకోరిక?

"సరే-మాట్లాడుదుగాని"అంటూ లోపలికి వెళ్ళిపోయాడు. కానీ అనీల్ ఆ విషయం మరిచిపోలేదు. రాత్రి భోజనాలు చేస్తున్నపుడు మళ్ళీ తండ్రితో అన్నాడు.

"డాడీ-మరి నేనెప్పుడు ప్రధానమంత్రితో మాట్లాడ్డం?" అని

"ఏం మాట్లాడతావ్" అడిగింది అనీల్ తల్లి-

"ఏదో ఒకటి. నీకెందుకు? ఆయనతో మాట్లాడాలంతే"

"దేశ ప్రధానమంత్రి అంటే ఏమనుకున్నావ్-మనలాంటి సామాన్యులు మాట్లాడ్డానికి కుదరదు."

"మరెలా?"

"నువ్వుపెద్దయి ఏ ఐ.ఎ.ఎస్. ఆఫీసరివో, రాజకీయనాయకుడివో అయితే అప్పుడు కుదరొచ్చు."



"పెద్దయ్యాకకాదు-ఇప్పుడే మాట్లాడాలి?"

"అయితే ఒకపని చెయ్యి-వచ్చేవారం ప్రధానమంత్రి మన వూరొచ్చే ప్రోగ్రాం వుందట- అప్పుడు నిన్ను తీసుకెళ్తాను. మాట్లాడుదూగాని" అన్నాడు భవానీప్రసాద్

"నిజంగానా డాడీ"

"నిజమే"

ఆ రాత్రి ఎన్నెన్నో కలలు కంటూ పడుకున్నాడు అనీల్.

ఆమరుసటి వారం' వచ్చింది- వచ్చినట్లే వెళ్ళింది కూడ

ఏదో శాస్త్రవేత్తల సదస్సులో మాట్లాడ్డానికి ప్రధాని వచ్చారు-వెళ్ళారు- ఆయనను కల్సుకునేందుకు వెళ్ళిన అనీల్‌కు నిరాశే ఎదురైంది.

"చూశావుగా..ఆయనెంత బిజీగా వున్నారో మనలాంటి వారు మామూలు విషయాలు మాట్లాడ్డానికి కుదరదు." అన్నాడు భవానీప్రసాద్

"ఆయన చుట్టూవున్న వారంతా ఎవరు డాడీ?"

"వాళ్ళంతా పెద్ద పెద్ద ఆఫీసర్లూ, మంత్రులూ, పోలీసాఫీసర్లూ, బాడీగార్డులూనూ..' 'చెప్పాడు భవానీప్రసాద్.

"బాడీగార్డులంటే..?"

"అంటే...మన ప్రధానమంత్రి దేశానికి ముఖ్యమైన వ్యక్తి కదా ఆయనకే ఆపదా కలగకుండా వాళ్ళు జాగ్రత్తగా 'చూసుకుంటారన్నమాట"

"వాళ్ళు ప్రధానితో మాట్లాడతారుగా"

"ఆహా"

"మరి మమ్మీ చెప్పినట్టు ఆయనతో మాట్లాడాలంటే పెద్ద ఆఫీసర్లే అవక్ఖ్లేదుగా"

భవానీ ప్రసాద్ మాట్లాడకుండా అక్కడనించి కదిలిపోయాడు. ఆమొచ్చట నెలలోనే వచ్చింది బాలలదినం-

ఆరాత్రి టెలివిజన్‌లో ప్రధానమంత్రి బాలలగురించి మాట్లాడేరు. ఢిల్లీలోని కొందరు బాలలతో చిరునవ్వులు చిందిస్తూ మాట్లాడేరు. మరీచిన్న పిల్లలకు చాక్లెట్లిచ్చి ముద్దులు పెట్టుకున్నారు-

ఆదృశ్యాన్ని చూస్తున్న అనీల్ మనసు





అదోలా అయిపోయింది. తనూ ఢిల్లీలో వుండివుంటే..ఆపిల్లలతో పాటు తనూ వెళ్ళివుంటే..ప్రధానితో మాట్లాడేవాడేగా

"ప్రధానమంత్రి ఎంతో గొప్పవ్యక్తి కావొచ్చు. కానీ ఆయనక్కడ రోజూ ఎంతో మందితో మాట్లాడుతూ వుంటారుగా-ఆ చాలామందిలో తనూ ఒకడు కాలేడా?"

అనీల్ ఆలోచించడం మొదలుపెట్టాడు.

నాలుగు రోజుల తర్వాత తల్లీ తండ్రీ ఏదో ప్రయాణం గురించి మాట్లాడుకుంటూంటే అక్కడికి వెళ్ళాడు అనీల్-

భవానీ ప్రసాద్ ఆఫీసులో నాలుగేళ్ళకోసారి కుటుంబమంతా ఇండియాలో ఎక్కడికైనా వెళ్ళిరావడానికి ఫ్రీ పాస్ యిస్తారు.

ఎటు వెళ్ళాలా అని తర్జన భర్జన పడుతున్నారు వాళ్ళు-

"ఇటు కన్యాకుమారి దాకా వెళ్తే దార్లో మద్రాసు, మదురై, ఊటీ..ఎన్నో చూడొచ్చు.' 'అంటున్నాడు భవానీప్రసాద్.

"ఒద్దు-కాశ్మీరే వెళ్దాం. దార్లో ఢిల్లీ, ఆగ్రా,చూడొచ్చు."అంటోంది అనీల్ తల్లి-

"ఏరా నువ్వుచెప్పు ఎటువెళ్దాం? అడిగేడు భవానీప్రసాద్."

"కాశ్మీర్"అన్నాడు అనీల్ ఠక్కున-


ఢిల్లీలో దిగేక గానీ తెలిలేదు భవానీ ప్రసాద్‌కి అనీల్ కాశ్మీర్ వైపు ఎందుకు వెళ్దామన్నాడో!

పార్లమెంటు భవనం చూస్తున్నపుడు పేచీ పెట్టేడు అనీల్- నేను ప్రధానమంత్రితో మాట్లాడతా-అని.

భవానీప్రసాద్‌కి ఏం చెప్పాలో అర్థం కాలేదు-

"ఇలాఢిల్లీ వచ్చిన వాళ్ళంతా ఆయనతో మాట్లాడాలంటే కుదుర్తుందా? మనం మాట్లాడే విషయమేమిటో..ఎందుకు కల్సుకోవాలనుకుంటున్నారూ తెలియజేస్తే... అది ప్రభుత్వ అధికారులకు సబబనితోస్తే అప్పుడాయనను కల్సుకొని మాట్లాడ్డానికి ఒప్పుకోవచ్చు. ఆ అవకాశం సాధారణంగా మనలాంటి సామాన్యులకు కలగదు." అని నచ్చజెప్పాడు-

అనీలేం మాట్లాడలేదు కానీ, వాడి కళ్ళలో సుళ్ళుతిరిగిన కన్నీటిని మాత్రం భవానీప్రసాద్ స్పష్టంగానే చూశాడు.



అనీల్ కోరిక కోరదగనది కాకపో వచ్చు-కానీ అది సంభవమా? అనీల్ దృష్టిని మళ్ళించడానికి వెళ్ళిన ప్రతి చోటా ఎన్నెన్నో అతని కిష్టమైన వస్తువుల్ని కొన్నారు భవానీప్రసాద్. కానీ అవేవీ అనీల్ లోని కోరికను అణచలేక పోయాయున్న సంగతి భవానీప్రసాద్ కి తెలియదు.

* * * *

"ప్రధానమంత్రి వచ్చేస్తున్నారు."

జనంలో కలకలం మొదలైంది-

వి.ఐ.పీలూ, పురప్రముఖులు, పోలీస్ సిబ్బంది, కెమేరామెన్ లూ, విలేఖర్లూ, టీవీరిపోర్టర్లూ- ఆవరణంతా జన సమర్ధంగా వుంది.

ఒకప్రక్క ఏడ్పులూ..మరొక ప్రక్క ఆశల చూపులూ-

ఆస్పత్రి ఆవరణంలో హడావుడిగా వుంది.

ప్రధాని కారు గుమ్మంలో ఆగింది-కారుదిగి, చకచకా నాలుగుఅంగలలో లోపలికి నడిచారు ప్రధాని-అతని వెనకే ఆరోగ్య మంత్రి, వ్యవసాయమంత్రి, పట్టణాభివృద్ధి మంత్రి,హోం శాఖామంత్రి-

అంతకు ముందే అక్కడి కొచ్చిన కేంద్ర భూకంపనాల పరిశోధనా విభాగపు డిప్యూటీ డైరక్టర్ జనరల్ ప్రధానికి వివరాలు అందజేస్తున్నారు.

"నిన్న తెల్లవారు ఝామున ప్రజలంతా గాఢనిద్రలో వుండగా జరిగింది సార్-ఒక నిముషంపాటు భూమి కంపించింది."

"భూకంప తీవ్రత రిచ్ తటర్ స్కేలు మీద 6.5 పాయింట్లు సమోదయింది సార్- 1934 సం|| తర్వాత యింత భారీ భూకంపం రావడం ఇదే ప్రథమం-"

"ఇప్పటికి సుమారు నాలుగొందల మంది మరణించారని తేలింది. గాయపడినరెండువేల మందిలోనూ వెయ్యిమందికిపైగా యీ ఆస్పత్రిలోనే చికిత్స చేస్తున్నారు-"

ఒక్కొక్కరుగా ప్రధానికి వివరాలు చెబుతున్నారు-

ఆయన ఏవేవో అడుగుతున్నారు-సహాయక కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా హోం, వ్యవసాయమంత్రిత్వశాఖలకు ఆజ్ఞలు జారీ చేశారు.

ఆ తర్వాత ఆస్పత్రిలో కోలుకుంటున్న భాధితులను ఒక్కొక్కరినీ పరామర్శించడం మొదలు పెట్టేరు.

"ఇది ఎలా జరిగిందో మీరు చెప్పగలరా" తలకీ, చేతులకీ కట్లతో వున్న భవానీప్రసాద్ ని ప్రశ్నించేరు ప్రధాని-

"అందరం [illegible] వుండగా భూమి కంపించింది- ఒక్కసారి ఇంటిల్లిపాది ఉలిక్కిపడి లేచాం- అప్పటికే యింటిగోడ పగుళ్ళిచ్చింది- ప్రాణభయంతో బయటకు పరుగులెత్తేం- ఆ సమయంలోనే ముందుగాని కప్పకూలింది- మృత్యువాతపడకుండా ఎలా తప్పించుకున్నామో ఆదేముడికే తెలియాలి"

ఆప్రక్క బెడ్ మీదున్న అనీల్ కి అన్నీ వినబడుతున్నాయి-

అటు ప్రధానమంత్రి ప్రశ్న-ఇటు తండ్రి జవాబు-మధ్యలో ప్రజల గోల-అనీల్ కి ఒకప్రక్క సంతోషం-మరో ప్రక్క దుఃఖం కలుగుతోంది- సుమారొక పావుగంటనించీ శక్తినంతా కూడదీసు





కుని కళ్ళు తెరవాలని ప్రయత్నిస్తున్నాడు-కానీ ఏదో మత్తులో కూరుకుపోతున్నాడు-కుడికాలు భారంగా వుంది. నాలుకతడారిపోతూంది-

ప్రధాని అనీల్ దగ్గరకు వచ్చారు-

"ఏమైంది బాబూ-ఇప్పుడెలావుంది నీకు?" అనీల్ చేతిని తనచేతిలోనికి తీసుకుని అడిగేరు-అనీల్ బలవంతాన కనురెప్పలు కదిల్చినెమ్మదిగా విప్పేడు


ఎదురుగా ప్రధాని. భారతదేశపు ప్రధానమంత్రి తను ఎన్నాళ్ళుగానో మాట్లాడాలని కలలుకంటున్న ఒక గొప్పపదవిలో వున్న వ్యక్తి తన ఎదురుగా

మాట్లాడాలని పెదిమలు కదిల్చేడు-ఆనందంలో కళ్ళలోకి నీళ్ళూరుతున్నాయ్-ఏవేవో మాట్లాడాలనీ...ఎన్నో అడగాలనీ..ఏవో చెప్పాలనీ...కోరిక

కానీ మాట బయటకురావటానికి శక్తి చాల్లేదు

ప్రధానికదిలి పోతున్నారు....

అనీల్ కళ్ళలో నీటిపొర అడ్డంగా...దుఃఖానికి ప్రతీకగా




రాజీవ్ గాంధి హయాం చివరిరోజులలో వి.పి.సింగ్, ఆయన కొడుకు అజేయ్ సింగ్ కు విదేశాలలో రహస్య ఖాతాలున్నాయంటూ కాంగ్రెస్ (ఐ) ఆసాములు అల్లరి చేసిన విషయం విదితమేగదా! వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే రోజున రాజీవ్ గాంధి కూడా రాష్ట్రపతి భవన్ కు వచ్చారు. అందరుతో కలుపుగోలుతనంగా, నవ్వుతూ మాట్లాడుతూ కూర్చున్న రాజీవ్ గాంధి వద్దకు అజేయ్ సింగ్ వచ్చాడు. "హలో రాజీవ్! నాపేరు అజేయ్ సింగ్" అంటూ చెయ్యిచాచాడు. రాజీవ్ కు ఎవరైంది గబుక్కున గుర్తుకు రాక, అనుమానంగా చూస్తూ చెయ్యి చాపాడు."నేను...వి. పి.సింగ్ కొడుకుని" అని అజేయ్ అనడంతో, రాజీవ్ గాంధి, మొహం బిర్రబిగుసుకు పోయింది. ఒక్కక్షణం భయంకూడా వేసిందెమో తెలియదు.....